


శనివారం 15 -11-2025 | పేజీలు: 16

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి, వాటిని సాధించే దిశగా కృషి చేయాలి

విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు

మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం ఆహ్లాదంగా మారు తుంది

విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆహారాన్ని ఆస్వాదించిన జిల్లా ఎస్పీ

తల్లిదండ్రులకు వాహన నియ మ నిబంధనలపై, రోడ్డు నియ మాలపై ఆవశ్యకతను తెలియ జేయాలి

ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోన పోలీసు సహాయాన్ని, పో లీసు అక్కను సంప్రదించాలి

చెడు అలవాట్లు, చెడు వ్యస నాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




6 లో






## మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడుల

- మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద టెన్షన్... టెన్షన్...
- ఏం జరుగుతుందో తెలియక అయోమయం




5 లో

# మార్పుకు నాంది..

## గంజాయికి బానిసైన యువకు న్ని కోర్టు ద్వారా డిఅడిక్షన్ సెం టర్ కు తరలింపు

- జిల్లాలో మొట్టమొదటిసారిగా కోర్టు ద్వారా నయ
- మయ్యేంత వరకు డి అడిక్షన్ సెంటర్ లో చికిత్స
- తల్లిదండ్రుల పూర్తి అనుమతితో వ్యక్తిని డిఅడిక్షన్ సెంటర్ కు తరలింపు
- తల్లిదండ్రులు వ్యసనాలకు అలవాటైన పిల్లల భవిష్యత్తు కై జిల్లా పోలీసుల సహాయాన్ని సంప్రదించవచ్చు
- మార్పు కావాలనే, పిల్లల ఉ జ్వల భవిష్యత్తు ను కోరుకునే కుటుంబ సభ్యులకు జిల్లా పో లీసుల పూర్తి సహాయం
- వాట్సాప్ ద్వారా జిల్లా ఎస్పీ 8712659973 నంబర్ కు సమాచారం అందజేయండి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



6 లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

**వెల్లి విరిసిన నూతనోత్తేజం**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,( ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థి సమీప బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పై దాదాపు 24 వేల ఓట్ల మెజారిటీతో విజయం సా ధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ లో నూతనోత్తేజం వెల్లి విరు స్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎ త్తున సంబరాలు జరుపు కున్నారు. టపాసులు కాల్చి, మి ఠా యిలు పంచుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ని దర్శనమని కిసాన్ కాంగ్రెస్ పా ర్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలు పొందడంతో హర్షం వ్యక్తం చే శారు. ఈ మేరకు శు క్రవారం ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలోని తె లంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి సంబు రాలు జరుపుకున్నారు. ఒకరి నొకరు మిఠాయిలు తినిపించు కొని విజ యోత్సవాన్ని జరు పుకున్నారు. సోనియా, రాహు ల్ గాంధీ, రేవంత్ రెడ్డికి అను కూలంగా పార్టీ శ్రేణులు నినా దాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ల పాత్ర కీలకంగా ఉం దని, ప్రచారంలో వారికి అండ గా ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్ర త్యేక కార్యకర్తల బృందాన్ని పం పించడం జరిగిందని తెలిపా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే ఈ గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎ న్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్



పరిపా లనపై ప్రజలు సంతృప్తితో ఉ న్నారని అన్నారు. మరో 8 సం వత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో నా ర్నూర్ మాజీ సర్పంచ్ గజానన్ నాయక్, మాజీ కౌన్సిలర్ ము ర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షు దు వాసీం, మన్సూర్ ఖాన్, బ షీర్ బాయ్, దత్తు,నవీద్ ఖాన్, అప్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్, నవీన్ రెడ్డి, రం జిత్ రెడ్డి, కుదురు పాక సురేష్, అల్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో....**

అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గిమ్మ సంతోష్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సా ధించడం పట్ల హర్షం వ్యక్తం చే శారు. శుక్రవారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయ ఆవరణ లో పెద్ద ఎ త్తున హాజరైన కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తల తో కలిసి బా ణ సంచా కాల్చి సంబరాలు జ రుపుకున్నారు. ఒకరికొకరు మి ఠాయిలు తినిపించుకొని విజ యోత్సాహాన్ని పంచుకున్నా రు. తెలంగాణ లో కాంగ్రెస్ పా ర్టీ ప్రజా పాలనకు ఇది ఒక రెఫ రెండమని నాయకులు అన్నా రు.

# ప్రాణాలు రక్షించే వైద్య వృత్తి తో ప్రాణాలు తీస్తున్నారు



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** ఉగ్రవాదులు అనేక రూపాల్లో అమాయక ప్రజలపై దాదులు చేస్తూ ప్రాణాలు తీస్తున్నారని, ప్రజలను రక్షించడానికి వైద్య వృత్తి చేపట్టిన వారు కూడా తీ వ్ర వాదం వైపు మొగ్గు చూపు తున్నారని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల శంకర్ అన్నా రు. చూస్తే డాక్టర్ చదువులు చదివినటువంటి వాళ్ళు ఈ రో జు ఈ దేశంలో ఉన్నటువంటి వాళ్ళని చంపడానికి ఏ రకంగా కుట్ర చేసిందో మనమంతా కూ డా అర్థం చేసుకోవాలనీ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ గుర్తు చేశా రు. ఈ నెల 10 న ఢిల్లీలో జరి గినటువంటి కారు బాంబు వల్ల చనిపోయినటువంటి వాళ్లంద రికీ కూడా శ్రద్ధాంజలి ఘటిస్తూ మిగతా ఆసుపత్రులలో ఉన్న టువంటి వాళ్లంతా కూడా కో లుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ నట్లు తెలిపారు. గురు వారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే పాయల శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగినటువంటి దాడి ఆ యొ క్క బాంబు బ్లాస్టు మిగతా వా ర్తలన్నీ విన్న తర్వాత దేశమం తా ఒకేసారి ఉలిక్కి పడ్డదన్నా రు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వా ధులు ఈ దేశంలో చదువుకొని ఈ దేశంలో నివసిస్తున్నటువం టి కొన్ని శక్తులు పాకిస్థాన్ కు తొత్తులుగా మారారన్నారు. ఈ దేశ సంపద ద్వారా ఉన్నత చ దువులు చదువుకొని డాక్టర్ చ దువు సహజంగా డాక్టర్ అంటే దేవునితో సమానంగా ప్రాణా లు కాపాడే వాళ్ళని భావిస్తా మన్నారు. ఈరోజు చూస్తే డాక్ట ర్ చదువులు చదివినటువంటి వాళ్ళు ఈరోజు ఈ దేశంలో ఉ న్నటువంటి వాళ్ళని చంపడానికి ఏ రకంగా కుట్రలు చేసిందో మనందరికి తెలుసు అన్నారు. సైనేడ్ కన్నా 600 ఎక్కువ ఉ త్తేజగల ఆ యొక్క విషయాన్ని తయారుచేసిన ఎన్ ఐఎ గుర్తిం చిందన్నారు. ఈదేశంలో ఉన్న టువంటి గుళ్లల్లో ప్రసాదాల ల్లో కలపాలని తీర్థ ప్రసాదాల ను కలపాలని అదేవిధంగామం చినీటిలో కలపాలని దాని ద్వా రా లక్షల మంది ప్రాణాలు తీ యాలని ఆ యొక్క కుట్రను ఎన్ ఐఏ భగ్నం చేసిందన్నా రు. ఏదైతే ఈ రోజు టీవీలలో పేపర్లలో దాన్ని చూస్తే అసలు ఎంత పెద్ద ఘోర విపత్తు నుం చి ఈ దేశం బయటపడ్డదో మ నం అర్థం చేసుకోవాలన్నారు. భారతదేశం ప్రపంచానికే నా యకత్వం వహించే దిశగాముం దుకు సాగుతున్నటువంటి త రుణంలో ఏ రకంగా చేసిందో మనందరికీ తెలుసు అని అ న్నారు.ఈ సందర్భంగా కొన్ని రాజకీయ పార్టీలకు చెప్పదలు చుకున్నాం డాక్టర్లుగా చదివిన ఆ యొక్క వర్గం ప్రాణాలు తీ యడానికి ప్రయత్నం చేస్తున్న వాళ్లకు కొన్ని రాజకీయ పార్టీల మద్దతు పలుకుతూ ఉన్నాయి.



## జాఫ్రాపూర్ గ్రామంలో బాలల దినోత్సవం వేడుకలు

**సోన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** సోన్ మండలం జఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో చాచా నెహ్రూ 136 వ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పరమేశ్వర్ బాల్య దశ గొప్పతనాన్ని ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని వివరించారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు మాడిపల్లి హరిహర నాథ్ పాడిన "పిల్లలు దేవుడు చల్లనివారే "అనే పాట అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేకలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సిఐ సిహెచ్ అజయ్ కుమార్**

**ఖానాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నవంబర్ 15న నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ కోరారు ఖానాపూర్ కోర్టులలో నిర్వహించే కోర్టు లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులతో పాటు చెక్ బౌన్స్ కుటుంబ తగాదాలు పెండింగ్ కేసులు రోడ్డు భద్రత కేసులు సివిల్ ఇతరత్రా కేసులన్నీ రాజీ కోసం లోక్ అదాలత్ సంప్రదించాలన్నారు ఖానాపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని ఖానాపూర్ పెంబి కడెం దస్తురాబాద్ పోలీస్ స్టేషన్లకు చెందిన కేసులు ఉన్న కక్ష దారులు ఈ అవకాశాన్ని ఈనెల 15న ఖానాపూర్ కోర్టులో జరిగే లోక్ అధాలత్ వినియోగించుకుని రాజి కుదుర్చుకోవాలని దీనికి సంబంధిత ఎస్ఐలతో సంప్రదించి పెండింగ్లో ఉన్న కేసుల్ని పూర్తి చేయించాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై దూటా జ్యోతిమనిలు కోరుతున్నారు

## 16న నిర్మల్ లో జరిగే చాత్తాద శ్రీ వైష్ణవ వివాహ పరిచయ వేదిక విజయవంతం చేయాలి

**ఖానాపూర్ నవంబర్ 14( ప్రజా జ్యోతి) :** చాత్తాద శ్రీవైష్ణవ వివాహ పరిచయ వేదిక నవంబర్ 16ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంఘ అధ్యక్షులు వకుళ లాభరణం మధుసూదన్ నిర్మల్ డివిజన్ అధ్యక్షులు దాస్యం కృష్ణ స్వామి వివాహపరిచయ వేదిక కన్వీనర్ వకులాభరణం కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు వేదికలో పాల్గొనే కుటుంబాలు 16 ఆదివారం ఉదయం 10గంటలకు 216 రూపాయలతో వధువు వరుల పూర్తి బయోడేటా తో పాటు తప్పక చాత్తాద శ్రీ వైష్ణవ బి సి డి 28 కుల ధ్రువీకరణ పత్రం జతపరచి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు కార్యక్రమం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ మున్సిపల్ కోర్టు కార్యాలయాల సమీపంలో పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరిచయ వేదిక 12 గంటల నుంచి ప్రారంభించబడతాయని ఈ కార్యక్రమంలో పెళ్లిళ్ల కాబోయే అబ్బాయి అమ్మాయిలతో పాటు వారి తల్లిదండ్రులు సంబంధిత బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు పూర్తి వివరాల కోసం 9347399485, 9849 881454 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు

# మహిళల రక్షణే పోలీసుల ధ్యేయం

**మహిళల భద్రత కోసం ముందస్తు చర్యలు**

**పార్కుల నుంచి కాలేజీల వరకు ప్రత్యేక నిఘా**

**నిర్మల్ షీ టీమ్ విస్తృత పహారా**

**నిర్మల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం, మహిళలు అధికంగా ఉండే ప్రదేశాల్లో భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్మల్ షీ టీమ్ బృందం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో మహిళలు, బాలికలపై ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా షీ టీమ్ బృందాలు పార్కులు, స్కూళ్లు, కాలేజీలు, దేవాలయాలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, పబ్లిక్ ప్లేసులు వంటి ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్శనల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఈవ్‌టీజింగ్ నివారణ చర్యలపై ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అకతాయిలను నియంత్రించడానికి షీ టీమ్ ప్రత్యేక పహారా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి,వెంటనే అదుపులోకి



తీసుకొని మైనర్ ఆకతాయిలయితే,తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. మేజర్లపై మాత్రం సంబంధిత చట్టాల ప్రకారం పెట్టీ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో మహిళల భద్రత ఎల్లప్పుడూ మా తొలి ప్రాధాన్యం ఉంటుంది. మహిళల రక్షణ కోసం షీ టీమ్ ఎప్పుడూ అలర్ట్‌గా పనిచేస్తుంది. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఆకతాయిలు ఎక్కడైన గమనించిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ 87126 59550 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# న్యాయవాది పై దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరన

**ఖానాపూర్ నవంబర్:** నిర్మల్ లో ఇటీవల ఓ న్యాయవాది అనిల్ కుమార్ పై దాడికి నిరసనగా శుక్రవారం ఖానాపూర్ కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ మాట్లాడుతూ నిర్మల్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ సంఘటనను ఖానాపూర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని పోలీసులు న్యాయవాది పి. అనిల్ కుమార్ వాహనాన్ని ధ్వంసం చేయడం సరి కాదని రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఇలా బాద్యతరహితంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు న్యాయవాదుల పై దాడి న్యాయ వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు ఈ సందర్భంగా తమ బార్ అసోసియేషన్ నిర్మల్ కు సంఘీభావంగా, పిలుపు మేరకు, ఈ చట్టవిరుద్ధమైన చర్యకు వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేస్తూ బార్ అసోసియేషన్ 13నుంచి 17వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటున్నామని తెలిపారు ఈ సంఘటన కు బాద్యులైన పోలీసు సిబ్బంది పై అధికారులపై తక్షణమే క్రమశిక్షణా



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు మట్టేరి రాజశేఖర్,వెంకట్ మహేంద్ర, శివ,షబ్బీర్ పాష,సలీమ్ ఖాన్,షేఖ్ ఖదీర్, రచమల్ల అశోక్,ఎర్ర రవి, కదర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిజాన్ యూనియన్ రాష్ట్ర కమిటీలో నిర్మల్ వాసి చోటు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** విద్యుత్ సంస్థలో ప్రధాన సంఘంగా గుర్తింపబడి నిత్యం కార్మికుల సమస్యలపై పోరాడుతూ కార్మికులకు అనునిత్యం అండగా నిలుస్తున్న %ఱజుజు% 1104 యూనియన్ రాష్ట్ర కమిటీలో నిర్మల్ జిల్లాకు చెందిన %ఖ%.కృష్ణమాచారి ఆర్టిజాన్ నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సాయిబాబా రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఉత్తర్వులను జారీ చేసారని రాష్ట్ర కమిటీలో స్థానం లభించడంతో నిర్మల్ జిల్లా పరిధిలోని కార్మికుడికి పదవి రావడం సంతోషమని కృష్ణమాచారి కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యువ నాయకులు సైదు రాజు,స్వామి,రవి,గబ్బర్ సింగ్,శ్రీధర్,శేఖర్, జగన్, యుగేందర్, పృద్వి, రామ్ చందర్, గంగాధర్, మహేందర్, రాజేశ్వర్, శంకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్

ఖానాపూర్ నవంబర్ 14( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో గల తిమ్మాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ కార్యవర్గం శుక్రవారం జరిగింది గౌరవ అధ్యక్షులుగా కారింగుల గోపాల్ కిషన్ అధ్యక్షులుగా బక్కశెట్టి లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా మంత్రారాజ్యం దేవేందర్ తాళ్లపల్లి రాజా గంగన్న గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ద్యావతి రాజేశ్వర్ కోశాధికారిగా కారంగుల రాములు ఉప కోశాధికారిగా పిస్పాటి వెంకటప్పయ్య సహకార దర్శిగా గోడ పురం సందీప్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తుమ్మనపల్లి లక్ష్మణ్ సంస్కృత కార్యదర్శిగా పచ్చిమట్ల సాగర్ గౌడ్ ముఖ్య సలహాదారులుగా గంజి నరసయ్య ఆకుల శ్రీనివాస్ బక్కశెట్టి కిషోర్ వెంకట మహేంద్ర కరప శ్రీనివాస్ సూర్యప్రకాష్ రెడ్డి కావలి సంతోష్ తుమ్మనపల్లి వెంకటరమణ అక్షంతల ప్రభాకర్ అమరవీణ శంకర్ గౌడ్ బుర్ర రాజారాం గౌడ్ జి ఎల్ వి ప్రసాద్ కారింగుల సుమన్ కాసరపు మల్లయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాము దాసరి రాజన్న గుగ్గిల శంకర్ గౌడ్ బక్కశెట్టి శ్రీనివాస్ సల్ల జలంధర్ కంకట జనార్ధన్ నల్ల రాజేశ్వర్ అమంద రాజు సింగు ప్రవీణ్ తదితరులు ఎంపికైనరు

# జూబ్లీహిల్స్ గెలుపు పట్ల ఖానాపూర్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** రాజధాని హైదరాబాదులో ని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌక్లో టపకాయలు పేల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం,మున్సిపల్ మాజి చైర్మన్ అంకం రాజేందర్,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ నేత శ్యామ్ జంగిల్ శంకర్ మైనార్టీ మండల అధ్యక్షులు సలిం ఖాన్,పట్టం మైనార్టీ అధ్యక్షుడు షౌకత్ పాషా,పరిమి సురేష్ జన్నారపు శంకర్ తదితరులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు

# సాకేర గ్రామంలో అంగరంగ వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**సోన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** సోన్ మండలం సాకెర గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ శ్రీ రమా సహిత సత్యనారాయణ శివ పంచాయతన వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ నాల్గవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, హొూమం, వాసవి మాత పారాయణం, పల్లకి సేవ నిర్వహించడం జరిగింది.



# పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 14, (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ర్యాంక్ సాధించాలంటంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ లోని బార్ అసోసియేషన్ హాల్ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్ ల నియామకం కోసం అ భ్యర్థులకు ఏర్పాటు చేసిన అ వగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ ప రీక్షల్లో రాణించాలంటే ప్రాక్టీస్ అత్యవసరమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. అభ్యర్థులు గత పరీక్షల ప్రశ్న పత్రాలు ప్రాక్టీస్ చేయాలనీ, ఒక్కొకరికి ఒక విధంగా జ్ఞాపక శక్తి ఉంటుందని అన్నారు. సిల బస్ వారిగా ముఖ్యమైన అం శాలను నోట్ చేసుకొని, స్మార్ట్ గా చదవాలనీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు ఒక లక్ష రూపాయల ప్రోత్సా హకం, ఫైనల్ అయ్యాక మరో లక్ష రూపాయలు అందించడు జరుగుతుందన్నారు.న్యాయవాదులకు సంక్షేమ శాఖల ద్వా రా ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. తను చా లా ఇష్టంతో ఐఏఎస్ చదివాన ని, ఐఏఎస్ చదివే సమయం లో పొందిన అనుభవాలను అ భ్యర్థులతో పంచుకున్నారు. ఆ దిలాబాదు జిల్లా ప్రజలతో ఎన లేని అనుబంధం ఏర్పడిందని, జిల్లాలో పని చేయడం చాలా సంతాషంగా ఉందని అన్నారు. అనంతరం కలెక్టర్ ను బార్ అ సోసియేషన్ అధ్వర్యంలో స న్మానించారు. ఈ అవగాహన సదస్సులో శిక్షణ కలెక్టర్ సలో ని చబ్రా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రాల నగేష్, న్యా యవాదులు, శిక్షణ అభ్యర్థు లు, తదితరులు పాల్గొన్నారు.

# వింధ్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

సారంగాపూర్, నవంబర్ 14,ప్రజా జ్యోతి: మండలంలోని వింధ్య పాఠశాల లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉంటూ ఒకరోజు విద్యను బోధించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రమేష్ మాట్లాడుతూ చదువు గొప్పతనాన్ని ఉపాధ్యాయ వృత్తిని గౌరవిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య,పల్లవి, మంజుల,శ్రేని, స్రవంతి, సులోచన , సంధ్యారాణి , గౌతమి, సోని, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే మంచి పా రులుగా ఎదిగితే సమాజ అభివృద్ధి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 14, (ప్రజా జ్యోతి): విద్యార్థి దశ నుండే మంచి పౌ రులుగా ఎదిగితేనే సమాజాభి వృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలం మ న్నూర్ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాల లో అంతర్భాగమైన ఆరోగ్య జాతర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా పండి త్ జవహర్ లాల్ నెహ్రూ జ యంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ తొ లి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారు లందరికీ బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. చిన్నా రులు అంటే ఆయనకెంతో ఇష్ట మని, విద్యా సంస్థలు, పెద్ద ఇరి గేషన్ ప్రాజెక్టులు ప్రధాని ఉన్న సమయంలోనే ప్రారంభం అ య్యామని, ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల ద్వారా అన్ని అంశాలపై వారంలో రోజుకు ఒక అంశం చొప్పున అవగాహ న కల్పిస్తున్నామని, విద్యార్థు లు వారి తల్లి దండ్రుల్లో మా ర్పులు రావడం జరిగిందన్నా రు. ఈ రోజుతో ఆరోగ్య పాఠ శాల కార్యక్రమం సంవత్సరం పూర్తి చేసుకున్నామని, ఈ కా ర్యక్రమం విజయవంతం అ య్యేందుకు సహకరించిన అధి కారులకు కృతజ్ఞతలు తెలిపా రు. అదేవిధంగా పదవ త రగతి లో టాప్ 10 విద్యార్థు లకు ఉచితంగా ట్యాబ్ లను అందజేయడం జరుగుతుం దని, అదేవిధంగా ఉన్నత స్థా యి విద్య సంస్థల్లో సీట్ ఫ్రీ గా లభిస్తుందని అన్నారు. పాఠశా లల్లో అవసరమైన మౌలిక స దుపాయాల కల్పన కు ప్రభు త్వం, జిల్లా యంత్రాంగం చర్య లు చేపడుతుందని తెలిపారు. గ్రామంలో మెడికల్ షాప్ మం జూరుకు స్వయం సహాయక సంఘాలను గుర్తించి అవసర మైన చర్యలు చేపట్టాలని డి ఆ ర్డీఓ ఆదేశించారు. అంతకు ముందు ఉపాధి హామీ(జల్ సంచయ్ జన్ భాగిదారి) పథ కం అమలులో భాగంగా న్యూ ట్రీ గార్డెన్, ఆర్ వో వాటర్ ప్లాం ట్ ప్రారంభించి కలెక్టర్ మొక్క లను నాటారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి సునీ త, ఎంపీడీవో, ఏం ఈఓ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

# రైతుల కు మార్కెట్ యార్డులో భోజన వసతి

రైతుకు రూ 10 కే భోజనం



ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 13, (ప్రజా జ్యోతి): రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో భోజన వసతి కల్పిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదిలా బాదు మార్కెట్ యార్డ్ లో ఇ స్కాన్ ట్రస్ట్ సహకారముతో రై తులకు 10 రూపాయల మ ధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు పాయ ల శంకర్ తో కలిసి కలెక్టర్ ప్రా రంభించారు. అనంతరం కలెక్ట ర్, ఎమ్మెల్యే, డిసిసిబి అడ్డి భో జారెడ్డి రైతులకు వడ్డించి వారి తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం ఆదిలాబాద్ మార్కెట్ యార్డు లో ఇస్కాన్ వారి సహకారంతో పది రూపాయలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జ రిగిందని అన్నారు. బయట మార్కెట్ లో ఎక్కువ ధర ఉ న్నందున తక్కువ ధరతో నా ణ్యత, హైజీన్ గా ఇక్కడ భోజ నం అందించడం జరుగు తుం దన్నారు. అమ్మకాల కొరకు మార్కెట్ కు వచ్చిన రైతులకు, వారి వాహనాల డ్రైవర్ లకు ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. ఒక్క పూట భోజనాని కి 35 రూపాయలు ఖర్చు అవ తున్నట్లు అంచనా వేసి, 15 రూ. మార్కెటింగ్ శాఖ కాంట్రి బ్యూషన్ తో, 10 రూ. ఇస్కాన్ ట్రస్ట్ కాంట్రిబ్యూషన్ తో, 10 రూ. రైతుల కాంట్రిబ్యూషన్ తో ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమానికి అ నుమతి ఇచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పాయ ల శంకర్ మాట్లాడుతూ, ఇస్కాన్ ట్రస్ట్ సహకారంతో ఈ రోజు ఆ దిలాబాద్ మార్కెట్ లో మధ్యా హ్న భోజనం కార్యక్రమం ప్రా రంభించడం శుభ పరిణామ మని, దేశానికి అన్నం పెట్టే రైత న్నకు ఒకపూట భోజనం పెట్టే అవకాశం దొరికిందన్నారు. జి ల్లాలోని అన్ని మార్కెట్ యార్డు ల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చేందుకు తనవంతు కృషి చే స్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి గ జానంద్, ఇతర అధికారులు, ఇస్కాన్ ట్రస్ట్ ప్రతినిధులు, రై తులు, తదితరులు పాల్గొన్నా రు.

# పాఠశాలల్లో వసతుల ఏర్పాటుకు తక్షణ చర్యలు



ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 13, (ప్రజా జ్యోతి):గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల ఏర్పా టుకు తక్షణ చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు జారీ చేశారు. నేరడి గొండ, బేలా, బీంపూర్, బోథ్, జైనథ్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, మరు గుదొడ్లు, విద్యుత్, కిచెన్ షెడ్, ప్రహరీగోడ వంటి మౌలిక సదు పాయాల కల్పన, పనుల పు రోగతిపై జడ్పీ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మూడవ దశ సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధి త అధికారులకు పలు సూచ నలు చేస్తూ, పాఠశాలల్లో ప్రా థమిక వసతులు సమగ్రంగా అందుబాటులో ఉండేలా తక్ష ణ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ప్రతి పాఠశాల విద్యా ర్థుల సౌకర్యం, భద్రత దృష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీటి సదు పాయాలు, విద్యుత్ కనెక్షన్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడలు పూర్తి స్థాయిలో ఉండాలని సూ చించారు.ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మ ర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధి కారి రాజేశ్వర్, అధికారులు, ఆయా మండలాల ఎం ఈ ఓ లు, కోఆర్డినేటర్లు, పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు, క్లస్టర్ రి సోర్స్ పర్సన్లు తదితరులు పా ల్గొన్నారు.

# లక్ష్మణ చాంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబురాలు



**లక్ష్మణ చాంద, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచి ఘన విజయం సాధించడంతో మండల కేంద్రంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు టపాకాయలు పేల్చి ఘనంగా విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అక్రమంగా కబ్జాలకు గురైన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాతో మళ్లీ రికవరీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరు నాయకులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ విజయం సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరు కాంగ్రెస్ వైపు ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తారన్నారు. టిఆర్ఎస్ బిజెపి ఒకటై బిజెపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా రాలేదని దీనికి బిజెపి నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మురళి, నిమ్మ సాయి, సుంకరి సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, ముద్ర బోయిన వినేష్, బిట్లింగు రజనీకాంత్, బిక్కునూరి రాజు, కల్లెడ భూమన్న, బొజ్జ వెంకటి, నాయుడి రవి, కూన నితిన్, లక్కల యోగి, లక్కల శ్రీకాంత్, సుర్జాపురం సుబ్బు, తోకల భీమేష్, మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, అగ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** కీడా రంగంలో రాణించడం ద్వారా అనేక ఉపాధి అవకా శాలు దక్కించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్థానిక న్యూ హౌసింగ్ బోర్డు లోని మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల, కళాశాలలో జరిగిన క్రీడా వార్షిక ముగింపు వేడుక ల్లో పాల్గొని, కలెక్టర్ జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపాలని సూ చించారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభమవుతోందని, అదిలా బాద్, జాతర్ల, ఉట్నూర్‌లలో ఇ ప్పటికే క్రీడా పాఠశాలలు ఉ న్నాయని గుర్తుచేశారు. విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. క్రీడల్లో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటా ద్వారా ప్ర భుత్వ ఉద్యోగాలు పొందే అవ కాశం ఉందని తెలిపారు. వి ద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే ఐఐటి, నీట్, జెఈఈ వంటి పోటీ పరీ క్షల్లో రాణించేందుకు ప్రత్యేకం గా కోచింగ్ అందుబాటులో ఉం దని తెలిపారు. అదనంగా, వ సతి గృహాల్లో మెనూ, కాస్మోటి క్ చార్జీలను పెంచినట్టు కలెక్టర్ వివరించారు. వృద్ధులను ఓల్డ్ ఏజ్ హోమ్స్‌లో ఉంచకుండా గౌరవంగా చూసుకోవాలని ఆ యన పిలుపునిచ్చారు. క్రీడల్లో ఓడిన విద్యార్థులు నిరుత్సా హపడకుండా, వచ్చే పోటీల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కలెక్ట ర్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు అందజే సి అభినందించారు. ఈ కార్య క్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా ధికారి గణేష్ జాదవ్, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరు లు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ -డగ్స్‌కు దూరంగా ఉండాలి




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అన్నారు. ఆది లాబాద్ రిమ్స్ ఆడి టోరి యం లో శుక్రవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు లో ర్యాగింగ్, డ్రగ్స్, మత్తు ప దార్థాల ప్రమాదాలపై అధికారు లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జి ల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వల నతో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, ర్యాగింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లు యువ జీవి తాన్ని అంధకారంలోకి తీసు కె ళ్తాయని అన్నారు. చట్టపరంగా ఇవి తీవ్రమైన నేరాలు, కఠిన శిక్షలు ఉంటాయి అని హెచ్చ రించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టా లను వివరించి, విద్యార్థులు నే రాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి అలవా ట్లు, మంచి స్నేహాలు, మంచి లక్ష్యాలు మాత్రమే ఉజ్వల భవిష్యత్తుకి దారి తీస్తాయ న్నారు. దురలవాట్లకు దూరం గా ఉంటేనే జీవితంలో ఎదగ వచ్చన్నారు. అపరిచితుల ప ట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద అంశాలు కన్పించిన వెంటనే పోలీసుల కు తెలియజేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సి.ఎం. రాజ్య లక్ష్మి, రిమ్స్ సంచాలకులు డా. జైసింగ్ రాథోడ్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎన్రాల నా గేశ్, రిమ్స్ బోధన%-% భోదనేత ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.



# జిల్లా యువజన ఉత్సవాలలో జాం విద్యార్థినిల ప్రతిభ

**సారంగాపూర్, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్ విద్యార్థి నిలు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు పోటీలలో ఎన్టీఆర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు జానపదా నృత్యం, చిత్రలేఖన పోటీలలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా జానపద నృత్యాల నందు విద్యార్థినిలు చక్కటి ప్రతిభ కనబరిచి మూడవ స్థానం గెలుచుకున్నారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ బి సంగీత, సిబ్బంది విద్యార్థినులను అభినందించారు.

# ముస్లిం ఏక్తా సంఘం,పవర్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ వర్కర్ , తరపున సియసత్ విలేఖరి అజర్ కి ఘన సన్మానం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా ప్రముఖులు సియసత్ విలేకరి అజార్ కి తెలంగాణ ప్రభుత్వ తరపున ఉర్దూ అకాడమీ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా జలీల్ అజర్ తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేయరు. పవర్ ఎలక్ట్రిషన్ వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు మొయిజ్, జలీల్ అజర్ కి సన్మానం చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముజాహిద్, అబ్దుల్ సాజీద్, ముత్యం రెడ్డి, అర్షద్, ఇమ్రాన్, జహీర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సంబరాలు చేసిన నాయకులు



**సారంగాపూర్, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** జూబ్లిహిల్స్ సీటు గెలవడంతో మండలంలోని చించోలి (బి) గ్రామంలో సంబరాలు చేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ షెఫిక్,,మాజీ సర్పంచ్ చందు,మాజీ ఉప సర్పంచ్ పోశెట్టి , ఆత్మ డైరెక్టర్ రాజలింగు, సీనియర్ నాయకులు లస్మన్న,వంజరి కిషన్ ఆడేళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవల్లో వేగం, ఖచ్చిత త్వం పెంచాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఆధార్ సేవలను మ రింత అందుబాటులోకి తీసు కురావడంతో పాటు ప్రజలు ఎ దుర్కొంటున్న సమస్యలను త క్షణమే పరిష్కరించేలా చర్య లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదే శించారు. శుక్రవారం జడ్పీ స మావేశ మందిరంలో ఆధార్ ఆ పరేటర్లతో నిర్వహించిన సమీ క్ష సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఇటీవల నిర్వహించిన ఆధార్%-%మీసేవ ప్రత్యేక సమీ కృత శిబిరాల్లో దరఖాస్తు చేసి న విద్యార్థులకు మంజూరైన ఆధార్ కార్డులు, ఆదాయ, ని వాసతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ చేతుల మీ దుగా పంపిణీ చేశారు. అలాగే ఆధార్ కేంద్ర నిర్వాహకులకు ల్యాప్‌టాప్‌లను కూడా అంద జేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు కలె క్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ప్రజా సేవల్లో ఆధార్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జిల్లాలో ఆధార్ నమోదు, అప్డే ట్ ప్రక్రియల్లో కొన్ని సాంకేతిక సమస్యలు వస్తున్న నేపథ్యం లో వాటిని తక్షణమే పరిష్క రించాలని సంబంధిత




అధికా రులకు సూచించారు. మీసేవ, ఆధార్ ఆపరేటర్లు పరస్పర స మన్వయంతో పని చేస్తే మాత్ర మే ప్రతి దరఖాస్తు ఖచ్చితత్వం తో, నిర్ణీత గడువులో పూర్తి చే యగలమని స్పష్టం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉం డకూడదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆ ర్డీఓ స్రవంతి, ఈ డి ఎం రవి, సెక్టోరల్ అధికారి రఘురమణ, ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వా హకులు, మండల తహశీల్దా ర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ప్రజలు ఆదరించారు నవీన్ యాదవ్ ను గెలిపించారు

**లక్ష్మణ చాంద, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఆదరించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ గెలుపుకు కృషి అయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం రోజున ఆయన మాట్లాడుతు 10 సంవత్సరాలు ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడి జూబ్లీహిల్స్ అడ్డాలో కాంగ్రెస్ జెండాను ఎగురవేశారని అన్నారు. బీజేపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోగా బీ ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో ఘన విజయాన్ని సాధించన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పది సంవత్సరాల బీఆర్ ఎస్ జూబ్లీహిల్స్ అడ్డాలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి, వాటిని సాధించే దిశగా కృషి చేయాలి

విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు

మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం ఆహ్లాదంగా మారు తుంది

విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆహారాన్ని ఆస్వాదించిన జిల్లా ఎస్పీ

తల్లిదండ్రులకు వాహన నియ మ నిబంధనలపై, రోడ్డు నియ మాలపై ఆవశ్యకతను తెలియ జేయాలి

ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోన పోలీసు సహాయాన్ని, పో లీసు అక్కను సంప్రదించాలి

చెడు అలవాట్లు, చెడు వ్యస నాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** జాతీయ బాలల దినోత్సవ సం దర్భంగా ఆదిలాబాద్ పట్టణం లో శ్రీ చైతన్య పాఠశాలలో ఏ ర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ పాల్గొని విద్యార్థినీ, వి ద్యార్థులకు తమ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి మొదటగా ఘన స్వాగతం పలికిన విద్యార్థులు, పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వా నించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశానికి సుదీర్ఘ కాలం పాటుగా ప్రధానమంత్రిగా పని చేసిన జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లల పట్ల ఉన్న మక్కువతో వ్యవహరిస్తున్న తీరును, పిల్ల ల హక్కులు, విద్య, సంక్షేమం గురించి అవగాహన పెంచడా నికి వారి జయంతిని, జాతీయ బాలల దినోత్సవం గా జరుపు కుంటున్న విషయాన్ని గుర్తు చే శారు. విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కొని వాటిని సాధించే దిశగా ప్ర తిరోజు కష్టపడి కృషి చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మంచి ఆహార అ లవాట్లను అలవర్చుకోవాలని, చెక్కరి, ఉప్పు, నూనె, కలిగిన పదార్థాలను ఎక్కువగా తిన డం వల్ల అనారోగ్య బారిన ప డతారని విషయాన్ని తల్లిదం డ్రులకు తెలియజేయాలన్నా రు. కళాశాలలో, పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా, ఎ లాంటి వేధింపులకు గురైనా వెంటనే డయల్ 100 ద్వారా లేదా పోలీస్ అక్క అనే కార్య క్రమంలో పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులకు వాహన నియ మ నిబంధనలు, రోడ్డు నియ మ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ సీట్ బెల్టు హెల్మెట్ ధ రించి బయటకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని, వాటిపట్ల ఉన్న ఆవశ్యకతను తెలియ జే యాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని, అవి భవిష్యత్తును నాశనం చే స్తాయని, ఉత్తమ అలవాట్లతో ఉన్నత లక్ష్యాలను సాధించ వ చ్చని సూచించారు. మహిళలు చిన్నారుల భద్రతకై జిల్లాలో పోలీసు వ్యవస్థ ప్రత్యేకంగా పో లీసు అక్కా అనే కార్యక్రమాల ద్వారా రక్షణ చర్యలను చేప డుతుందని తెలిపారు. పాఠ శాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిఫెస్ట్ అనే కార్య క్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రా రంభించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ విద్యా ర్థులు తయారుచేసిన వివిధ రకాల తినుబండారాలను ఇ ష్టంతో ఆస్వాదించడం, విద్యా ర్థులను ప్రశంసించారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది మూగ నవీన్ పాల్గొన్నారు.

# మార్పుకు నాంది..

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసుల సహాయంతో గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడి, గంజాయికి బానిసై న గుడిహత్నూర్ మం డలానికి చెందిన ఒక వ్యక్తిని తన తల్లిదండ్రుల పూర్తి అను మతితో న్యాయస్థానం ముం దు హాజరుపరచగా భాధితుని కి పూర్తి నయం అయ్యేంతవర కు పట్టణంలోని డవ్ సెంటర్ లో చికిత్సను అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ మొట్ట మొదటిగా జిల్లాలో మార్పుకు నాంది పడిందని, గంజాయికి మాదకద్రవ్యాలకు బానిసగా మారిన వ్యక్తులకు నయం చే సేందుకు జిల్లా పోలీసు యం త్రాంగం సరికొత్త ఆలోచనతో ముందుకు వెళుతుందని తెలి పారు. గత 12 న మధ్యాహ్నం 15.40 గంటలకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా గూడి హత్నూర్ గ్రామం హిందుస్థాన్ ధాబా వద్ద వ్యక్తి ఒకరు గంజా యి సేవిస్తున్నాడన్న సమాచా రం అందింది. వెంటనే ఉన్నతా ధికారుల ఆదేశాలతో అనుమా నాస్పదంగా తిరుగుతున్న రా థోడ్ దేవిదాస్ అనే వ్యక్తిని అ దుపులోకి తీసుకున్నారు. అత డు గంజాయి సేవిస్తున్నట్లు అం గీకరించగా, డ్రగ్ టెస్ట్ కిట్ ద్వా రా పరీక్షించగా టి ఎచ్ సి పాజి టివ్‌గా వచ్చింది. అనంతరం డ్రగ్ టెస్ట్ కిట్ కంటైనర్, మొబై ల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకు ని, స్టేషన్‌కు తీసుకురాగా, అవ సరమైన చర్యలు తీసుకునేం దుకు కేసు నమోదు చేశారు. మార్పును కోరుకునే తల్లి దం డ్రులు వ్యసనాలకు బానిసైన వ్యక్తుల అలవాట్లను మార్చేం దుకు జిల్లా పోలీసుల వద్దకు వచ్చినట్లయితే వారికి పూర్తి సహాయ సహకారాలు అంద జేయడం జరుగుతుందని తెలి పారు. వ్యసనాల బారిన పడి న వ్యక్తులను మార్చేందుకు న్యాయస్థానం ద్వారా సహా యం అందజేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు. పిల్ల ల ఉజ్వల భవిష్యత్తును కోరు కునే తల్లిదండ్రులు, మార్పు కో రుకునే తల్లిదండ్రులకు సదవ కాశంగా దీనిని ఉపయోగించు కోవాలని సూచించారు. తల్లి దండ్రులు దగ్గరలో ఉన్న పోలీ స్ స్టేషన్ గాని, ఎలాంటి సహా య సహకారాలకైన మెసేజ్ యువర్ ఎస్పి ద్వారా ఏర్పాటు చేసిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచా రం అందించవచ్చని తెలిపారు.





# ఆర్హత ఉన్న ప్రతి మహిళా సం ఘం సభ్యురాలు స్వయం సహా యక సంఘాలలో చేర్పించాలి

**నార్నూర్, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాలలో ఆర్హత ఉన్న ప్రతి మహిళలను, కిషోర బాలికలను, వృద్ధ మహిళల ను, వికలాంగులను సంఘాల లో చేర్పించి వారి జీవితాల్లో వె లుగు నింపాలని సెర్ప్ ఎస్ పి ఎం టి రవీందర్రావు కోరారు. అమ్మకు అక్షరమాల, ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాల్లో భా గంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడి 60 సంవ త్సరాలకు ఉన్న ప్రతి మహిళ లను స్వయం సహాయక సం ఘాలలో చేర్పించి వారి ఆర్థిక తోడ్పాటు కోసం కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా తీర్చిదిద్దాలని కోరారు. వచ్చే మార్చ్ 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని నార్నూర్ మండ లంలో 100% అక్షరాస్యత సా ధించిన మండలం గా నార్నూర్ కు గుర్తింపు తేవాలని అన్నా రు. నార్నూర్ మండలాన్ని సె ర్ప్ సంస్థ దత్తత మండలం గా తీసుకుందని అన్నారు. మండ లంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వివో చదువురాని మహిళల వివరాలను సేకరించి ఆ జాబి తాను మండల సమాఖ్య ఏపి ఎం రాజారామ్ కు అందించి ఎంపీడీవో కి సబ్మిట్ చేయాల ని కోరారు. పగతో ద్వేషంతో కత్తితో సాధ్యం కానిది కేవలం ఒక చదువుతోనే మనిషి అభి వృద్ధి అన్ని రంగాలలో సాధ్య మవుతుందని అన్నారు. భార త రాష్ట్రపతి అత్యంత మారు మూల గ్రామాలలో నివసించి ఒక గిరిజన మహిళ అయినా మన భారత రాష్ట్రపతి ము ర్మును, మన రాష్ట్ర మంత్రి గిరి జన మహిళ అయినా సీతక్క ను ప్రతి ఒక్క మహిళ వారిని ఆదర్శంగా తీసుకొని చదువు నేర్చుకోవడానికి ముందుకు వచ్చి అక్షరాస్యతలో మహిళల ముందు ఉండాలని కోరారు. చదువు రాని వారికి చదువు నేర్చుకున్న మహిళలు చదు వును నేర్పించి వారికి విద్య అ నే దానాన్ని చేస్తే జీవితంలో వి ద్యాదానం మహాదానమని, వి ద్యా దానం ఎప్పటికీ తరగని ఆస్తిగా మిగులుతుందని అ న్నారు. భారతదేశంలో నేడు 11 కోట్ల మంది మహిళలు స్వ యం సహాయక సంఘాలలో చేరి ఉన్నారని. వీటికి ముఖ్య కారణం 2000 సంవత్సరం జూన్ 16న ఆనాటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మని కుమారి ఆదిలా బాద్ జిల్లాలోని గిరిజన జిల్లా అయిన ఉట్నూరులోని కేబి కాంప్లెక్స్ లో వెలుగు అనే కార్య క్రమంతో పేదరిక నిర్మూలన సంస్థని ఏర్పాటు చేసి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి అవు తుందని, ఒక సిల్వర్ జూబ్లీగా 25 సంవత్సరాలు పూర్తి చేసు కున్న గడ్డ ఉట్నూర్ అని అన్నా రు. దేశంలోనే మొట్ట మొద టిసారిగా ఉట్నూరులో ప్రారం భమైన వెలుగు పథకం నేడు దే శంలోని అన్ని రాష్ట్రాలలో అ మలవుతుందని అది ఆదిలా బాద్ తోటి మొదలయిందని ఆదిలాబాద్ ఒక మంచి పేరు ఉందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజ న మండలం అయిన నార్నూర్ మండలాన్ని కూడా రాష్ట్రంలో అక్షరాస్యతలు ముందు ఉంచ డానికి 100% సాధించేలా సీసీ లు, వివో ఏలు, మండల సమా ఖ్య ఓబీలు, కార్యనిర్వహక స భ్యులు మండలానికి సంబం ధించిన లైన్ డిపార్ట్మెంట్లు అం దరి సహకారంతో నార్నూర్ మండలాన్ని అక్షరాస్యతలో ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ ఏపీ డి జాదవ్ గో విందరావు ఎంపీడీవో ఏపీఎం రాజారాం ఉల్లా సిఆర్పిలు స్వ ప్న రాజవర్ష మండల సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు కార్య వర్గ సభ్యులు సీసీలు జాడి జై పాల్ దేవి సింగ్ సూర్యకాంత పవార్ శ్రీరామ్ జాదవ్ అరుణ సక్రు బాయి, రేవయ్య, వివో ఏ లు ఓబీలు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం సెర్ప్ ఎస్ పి ఎన్ టి రవీందర్రావును మం డల సమాఖ్య ఓబిలో శాలువా తో సన్మానించారు.

# సెల్ ఫోన్ దొంగతనం చేసిన ఇ ద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** సెల్ఫోన్ దొంగతనం చేసిన ఇద్ద రు వ్యక్తులను అరెస్టు చేసి రి మాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమా ర్ తెలిపారు. బాల శంకర్ కృష్ణ, బైరి భాను ప్రసాద్ లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు సామల ప్రశాంత్ గత సంవత్స రం అక్టోబర్ 14 వ తారీఖున మధ్యాహ్నం బస్టాండ్ సమీపం లో ఒక పాన్ షాప్ వద్ద నింది తుల లో ఒకరైన బాలశంకర్ కృష్ణతో కూర్చోవడం జరిగింది. ఆ సందర్భంలో బాధితుని కి ఉన్న రెండు మొబైల్ ఫోన్లో ఒక ఫోను బాలశంకర్ కృష్ణ, బాధి తునికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా దొంగలించ డం జరిగింది. ఆ మొబైల్ ఫో న్ ను కొన్ని రోజుల తర్వాత తన బంధువైన బైరి భాను ప్ర సాద్ అనే వ్యక్తికి అందజేసి వి నియోగించుకోవాలని సూచిం చారు. ఈ ఘటనలో బాధితు డు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో పోలీసు ద్వారా ఫిర్యాదు చేయ గా మొబైల్ ఫోన్ ను కనుగొని దర్యాప్తు చేయగా ఈ వివరా లు తెలిపారని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. నిందితు డు సమాజంలో ఎస్సీ, ఎస్టీ వి జిలెన్స్ మానిటరింగ్ కమిటీ స భ్యుడుగా ఉన్న విషయాన్ని తె లిపారు. నేరానికి పాల్పడిన కా రణంగా వీరిద్దరిని గురువారం అరెస్టు చేసి శుక్రవారం న్యాయ స్థానం ద్వారా రిమాండ్ కు తర లించడం జరిగిందని తెలి పా రు. ప్రజలను బెదిరించే వారి ప ట్ల, రౌడీ యిజంచేసేవారి పట్ల, దౌర్జన్యం చేసే వారి పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం కఠినం గా వ్యవ హరించనున్నట్లు చట్ట ప్రకారం చర్యలు తీసుకో నున్న ట్లు తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం దౌర్జన్యం చేసే వా రి పట్ల చట్ట వ్యతిరేక కార్యకలా పాలు నిర్వహించే వారి పట్ల ప్ర త్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులు నిర్భ యంగా జిల్లా పోలీసు యం త్రాంగాన్ని సంప్రదించ వచ్చని, జిల్లా పోలీసు యంత్రాంగం స హాయ సహకారాలు అంది స్తుందని తెలిపారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు గుణా త్మక విద్యను అందించాలని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభి వృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇం చార్జ్ యువరాజ్ మర్మాట్ అ న్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను (బాలురు) సందర్శించి రిజిస్ట ర్లు, తరగతిగదులు, మధ్యా హ్న భోజనం నాణ్యత, పరిస రాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ విద్యారంగ బలోపే తం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభు త్వ పాఠశాలలు, సంక్షేమ వస తి గృహాలలో విద్యార్థులకు అ వసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వి ద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ప్రతి రోజు మెనూ ప్ర కారం పోషక విలువలు గల ఆ హారాన్ని అందించాలని, విద్యా ర్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించా లని, వారి ఆరోగ్యం పట్ల



ప్రత్యే క శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధ న చేయాలని తెలిపారు. దోమ ల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశు ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశా ల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మ రుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యా సన సామర్థ్యాలను పరిశీలిం చారు. ప్రతి విద్యార్థికి చదవ డం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**నిర్మల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** గ్రామీణ మండలం కొండాపూర్ లోని బాల సదనంలో బాలల దినోత్సవ వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఉన్నతాధికారులు చిన్నారులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి అభిరుచులు, చదువు, అవసరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత నిర్మల్ బాల సదనమే పిల్లలకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందించిన సంస్థగా నిలిచిందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ కార్డులతో పిల్లలు పూర్తిగా ఉచిత వైద్య సేవలను పొందగలరని చెప్పారు. అలాగే ప్రభుత్వం జారీ చేసే ఇతర గుర్తింపు పత్రాలను కూడా ప్రత్యేకంగా పిల్లల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు. ఇటీవల విద్యార్థులను హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంకి వైజ్ఞానిక యాత్రగా తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, పిల్లలంతా ప్రతిరోజూ



పాఠశాలకు వెళుతూ చక్కగా చదువుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్ని వేళలా అండగా ఉంటామని, ప్రతిరోజు ఆటలు ఆడి శారీరకంగా చురుకుగా ఉండాలని సూచించారు. బాల సదనం సిబ్బంది పిల్లలను తమ సొంత బిడ్డల్లా చూడాలని, చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని ఆదేశించారు. పిల్లలు చదువుతోపాటు ఆటలు కూడా ఆడాలి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి చదువుతోపాటు ప్రతిరోజు ఆటల్లో పాల్గొనాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రూ జయంతి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రిగా దేశంలో నీటి పారు దల రంగానికి ఎనలేని కృషి చే సిన మహనీయుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కాం గ్రెస్ సీనియర్ నాయకులు గి మ్మ సంతోష్ రావు అన్నారు. శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున హా జరైన పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివా ళ్లు అర్పించారు. వ్యవసాయక దేశంలో సాగునీటికోసం ఎన్నో బహుళార్ధక సాధక ప్రాజెక్టులు నిర్మించి సస్యశ్యామలం చేసిన గొప్ప చరిత్ర కలిగిన మహాను భావుడు నెహ్రూ అని కొనియాడారు.ఆయన హయాంలో దే శం అన్ని రంగాలలో గొప్పపు రోగతి సాధించిందన్నారు. ఆ యన ఆశయాల కనుగణంగా నడుచుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ గంగాధర్, గుడిపల్లి నగేష్, మంచాల మల్లయ్య, లోక ప్రవీణ్ రెడ్డి,ఎంఎ షకీల్, శ్రీలేఖ, ఖి జర్ పాషా, రఫీఖ్,జఫార్ అహ్మద్, డేరా కృష్ణారెడ్డి, మొయి న్ అహ్మద్ ,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని నెహ్రూ చౌర స్తాలో ఉన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రె స్ పార్టీ శ్రేణులతో కలిసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యానికి, ఆధు నిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజు ప్రతి భారతీయుడూ గౌరవంతో స్మరించుకోవాలని అన్నారు. దే శంలో శాస్త్ర విజ్ఞానం, పరిశ్రమ ల వికాసం, విద్యా రంగ విస్తర ణకు నెహ్రూ చూపిన దారి అ మూల్యం అని,రైతు, కార్మికుడి అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు ఆయన అని కొనియాడారు. నెహ్రూ చూపిన అ భివృద్ధి మార్గంలో కిసాన్ కాంగ్రెస్ కట్టుబడి ముందుకు సాగు తుందని పేర్కొన్నారు.నెహ్రూ ఆశయాలను యువత ఆచర ణలో పెట్టాలని, దేశ అభివృద్ధి కి అందరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ మాజీ సర్పంచ్ గజాన నాయక్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షు డు వసీం, మన్సూర్ ఖాన్, బషీర్ బాయ్, దత్తు,నవీద్ ఖా న్, అప్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్,నవీన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కుదురుపాక సురే ష్, అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో అమన్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ అమన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం కూడా భవిత కేంద్రంలోని అంగ వైకల్యాలు కలిగిన విద్యార్థుల కోసం అంకితాభావంతో సేవా కార్యక్రమా లు నిర్వహించడం నిజంగా అ భినందనీయం. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కలిసి ఇలాంటి పిల్ల లకు మరిన్ని అవకాశాలు, మ రింత మద్దతు అందించే దిశగా ముందుకు రావాలి. పిల్లలకు అవసరమైన ప్రేమ, శ్రద్ధ, ప్రో త్సాహం ఇవ్వడం మనందరి సామూహిక బాధ్యత అని అ న్నారు. ఈ కార్యక్రమంలో అమ న్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్ఫా త్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పర మేశ్వర్, ప్రిన్సిపాల్ రాజన్న, అజీమ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ భారీ విజయం

**రామకృష్ణపూర్ శ్రేణుల విజయోత్సవ వేడుకలు**



**రామకృష్ణాపూర్, నవంబర్ 14( ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన సందర్భంగా రామకృష్ణపూర్ కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవాలను నిర్వహించారు. ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ప్రజలకు, ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రణాళికాబద్ధంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారమే భారీ ఆధిక్యానికి కారణమని రామకృష్ణపూర్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విజయోత్సవాలకు ప్రత్యేక అతిథులుగా హాజరైన పిసిసి సభ్యులు పిన్నింటి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సార్లు బీఆర్ఎస్ గెలిచిన జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ఈ విజయమే చారిత్రాత్మకమని పేర్కొన్నారు. వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అభివృద్ధి అవరోధాలను పరిష్కరించేందుకు చేసిన కృషి ఈ విజయానికి దోహదపెట్టిందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. మభ్యపెట్టే రాజకీయాలు చేసే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. యు.ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు మొకినాపెల్లి రామకృష్ణ, రామ్ సాయి, బోనగిరి రవీందర్, కుర్మ సిద్దు, లెక్కల అనిల్, బన్నీ రవి తో పాటు గాండ్ల సమ్మయ్య, మాజి వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేష్, మెట్ట సుధాకర్, పలిగిరి కనకరాజు, లాడెన్, ఉప్పులపు సురేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, కుర్మ సురేందర్, నాగుల రాజు, సంఘ తిరుపతి, సంఘ రవి, నక్క శ్రీను, ఉటూరి రాజానర్సు, ప్రభాకర్, మారేపెల్లి రాజయ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు పిల్లలతో కలసి సందడి చేసిన తల్లులు

**స్మార్ట్ టీవీ, ప్రింటర్ డొనేట్ చేసిన స్వయం సహాయక మహిళలు**

**జన్నారం,నవంబర్14(ప్రజాజ్యోతి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొనకల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పేరెంట్–టీచర్ మీటింగులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లులు అందరూ ఒక్క దగ్గరకి చేరి పిల్లలతో కలసి ఆడి, పాడి ఉత్సాహంగా గడిపి బహుమతులు గెలుచుకున్నారు. స్వయం సహాయక మహిళలు తమ పొదుపు మొత్తం నుండి పాఠశాల అభివృద్ధి, మెరుగైన విద్యార్థం ఒక స్మార్ట్ టీవీ, ఒక కలర్ ప్రింటర్ విరాళంగా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం రాజేశం, చైర్ పర్సన్ మూల రేణుక, ఉపాధ్యాయులు శ్రీకాంత్, వనిత, సుజాత, సమ్రీన్, పిల్లల తల్లిదండ్రులు కవిత, భాగ్యలక్ష్మి, దివ్య, వనజ, గంగలక్ష్మీ, లతికా, మానస ఇతరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ విజయం- శ్యామ్ నాయక్ క్యాంప్ ఆఫీస్‌లో సంబరాలు



**ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో ఆసిఫాబాద్‌లోని కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీస్‌లో కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టి అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం, పార్టీ రాష్ట్రవ్యాప్తంగా శక్తిని మరింత పెంచుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుర్గం సోమన్న, ముండే దీపక్, గాజుల జక్కన్న, సత్యన్న, సంతోష్, బీసీ సంఘం ఉపాధ్యక్షులు బాలేష్ గౌడ్, డుక్రీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్‌లో మిస్టరీ దొంగతనం

**మూడు తులాల బంగారం మాయం**

**జైపూర్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జైపూర్: సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో దొంగతనం జరిగిందని మండల కేంద్రంలో గుసగుసలాడుతున్నారు,ప్లాంట్‌కు సంబంధించిన గెస్ట్‌హౌస్‌లో మూడు తులాల బంగారం మాయం అయినట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. గెస్ట్ హౌస్ లో బంగారం మాయం కావడంతో ఆ హౌస్ పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# మంచిర్యాల గాలిలో విషం! ప్రజల జీవనం అస్తవ్యస్తం!

**మంచిర్యాలరూరల్ నవంబర్14(ప్రజాజ్యోతి) :** మంచి ర్యాల జిల్లాలోని పరిశ్రమలు, బొగ్గు గనులు, పవర్ ప్రాజెక్టులతో రద్దీగా ఉండే మంచిర్యాల జిల్లాలో గాలి నాణ్యత రోజురోజుకీ దిగజారుతోంది.ధూళి, పొగ, వాహనాల ఉద్గారాలు,ఇవన్నీ కలసి జిల్లాలో కాలుష్యాన్ని ప్రమాదకర స్థాయికి తీసుకెళ్లాయి. “ఉదయం లేచిన వెంటనే దగ్గుతోనే రోజు మొదలౌతోంది” అని పలువురు స్థానికులు వాపోతున్నారు. పర్యావరణ నిపుణుల అంచనా ప్రకారం:రామగుండం%-%గోదావరిఖని: 180%-%240 ఏక్యూఐ,బెల్లంపల్లి: 160%-%200,మంచిర్యాల పట్టణం: 120%-%150 ఏక్యూఐ 150 ఎక్కితే శ్వాస సంబంధిత సమస్యలు తీవ్రం అవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్రాంతాల్లో ఏక్యూఐ తరచూ 180 పైకి వెళ్లడం ప్రజల్లో భయాందోళనలకు దారితీస్తోంది. కాలుష్యానికి కారణాలు:బొగ్గు గనుల ధూళి రోజుకు వేల టన్నుల బొగ్గు తవ్వకం, రవాణా జరుగుతున్న గనుల బెల్టో ధూళి చిక్కని పొరలా గాలిలో తేలుతోంది. “మా ఇళ్లు, మా దుస్తులు%ౌ% అన్నీ ధూళితోనే కప్పుకుపోతున్నాయి” అని కార్మికుల కుటుంబాలు చెబుతున్నాయి. పవర్ ప్లాంట్ల పొగ:థర్మల్ పవర్ స్టేషన్ల నుంచి వెలువడే పొగలోని పి.ఎం 10, పీఎం 2.5 కణాలు గాలిలో ఎక్కువసేపు నిల్వ ఉంటున్నాయి. “ఆకాశం ఎప్పుడూ మబ్బులతో ఉన్నట్టే ఉంది” అని రామగుండం ప్రజలు అంటున్నారు. రహదారులపై భారీ వాహనాల రద్దీ:భారీ డీజిల్ వాహనాల పొగ గాలి నాణ్యతను మరింత దెబ్బతీస్తోంది. రోజుకు 40 వేలకుపైగా వాహనాలు గోదావరిఖని%-%మంచిర్యాల మార్గంలో ప్రయాణిస్తున్నట్లు అంచనా. ఆరోగ్యంపై ప్రభావం:జిల్లాలో శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయించే వారి సంఖ్య 30%-%40% వరకు పెరిగిందని వైద్యులు చెబుతున్నారు .ప్రత్యేకంగా ప్రభావిత వర్గాలు పిల్లలు,వృద్ధులు,గనుల కార్మికులు,ఆస్థమా రోగులు““పిల్లలకు తరచూ అలర్జీలు వస్తున్నాయి డాక్టర్లకు వెళ్లని వారం లేదు” అని ఒక తల్లి కన్నీరుమున్నీరవుతోంది. వ్యవసాయానికి దెబ్బ:పరిశ్రమల ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో పంటల దిగుబడులు 10%-%15% శాతం తగ్గినట్లు రైతులు చెబుతున్నారు. ఆకులపై పేరుకునే బొగ్గు ధూళి పంట పెరుగుదల తగ్గించడమే కాకుండా నీటిని కూడా కలుషితం చేస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల స్పందన కరువు:ప్రజలు మీమాంసగా అడుగుతున్న ప్రశ్న ఇది.“కాలు ష్యం తగ్గించే చర్యలు తీసుకుంటాం” అని అధికారులు చెప్పినా, అమలు మాత్రం స్థానికులు ఆరోపిస్తున్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతను అందించిన రాంజీ మలోజీ సత్పాల్

**వాంకిడి నవంబర్ 14( ప్రజాజ్యోతి):** దేశానికి ఒక రాజ్యాంగ నిర్మాతను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపంలో ఈ దేశానికి అందించిన రాంజీ మలోజీ సత్పాల్ గారి త్యాగం ఎంతో అభినందనీయమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన సుబేదార్ రాంజీ మలోజీ సత్పాల్ 177వ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అల్ప వర్గాల వారికి చదువుకోవడానికి అవకాశం లేని రోజుల్లో తన కుమారుడైనటువంటి అంబేద్కర్ను ఉన్నత విద్యను చదివించడానికి ఆడదాని కష్టాలు పడ్డ రాంజీ మలోజీ సత్పాల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంతానాన్ని ఉన్నత స్థానానికి చేర్చడానికి విద్యయే భవిష్యత్తు బాటని అందరూ నా పిల్లలు బాగా చదివించడానికి సద్ద చూపాలని ఆయన కోరారు. త్రీ శరన్ పంచశీలు వందన అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మిఠాయి పంపిణీ చేశారు.

**ఘనంగా రాంజీ మలోజీ సత్పాల్ జయంతి**

అంబేద్కర్ తండ్రి మేజర్ రాంజీ మలోజీ సత్పాల్ గారి 177వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ ను చదివించడం లో రాంజీ చాలా కష్టాలను ఎదుర్కొని విజయం సాధించారని



అన్నారు. మిలటరీ మేజర్ గా పని చేసిన తన సంతానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సహితం చదివించలేని పరిస్థితి,కుల వివక్షత ఎదుర్కొంటున్న ఆ రోజుల్లో అంబేద్కర్ ఉన్నత విద్య చదివించాడని ఆయన అన్నారు.ప్రతి తండ్రి మేజర్ రాంజీ మలోజీ సత్పాల్ లాగా ఉంటే పిల్లను ఉన్నత చదులు చదివించడం కష్టమేమీ కాదని అన్నారు. అనంతరం జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ప్రాంతంలో మిఠాయి,పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే,బౌద్ధ ఉపాసకులు రమేష్ డోంగ్రే, దుర్గం మనోజ్,విఠల్ ,చంద్రమణి, జైపాల్, సురేష్, అన్నారావు, స్వాగత్, ప్రదీప్,ప్రకాష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాల దినోత్సవం

**దండేపల్లి, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** బాలల దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని వెలగనూరు,దండేపల్లి,గుడిరేవు తదితర ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు.వెల్గనూర్ పాఠశాలలో విద్యార్థులు ప్రధానోపె ాధ్యాయులుగా అభిరామ్, వ్యాయామ ఉపాధ్యాయులుగా ఐశ్వర్య, హర్షవర్ధన్, అటెండర్లు గా అశ్విత్, జస్వంత్ వ్యవహరించారు. అనంతరం విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.





# జూబ్లీహిల్స్ గెలుపుతో జైపూర్ కాంగ్రెస్‌లో పండుగ వాతావరణం

**జైపూర్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో జైపూర్ మండలంలో కాంగ్రెస్ నేతల్లో ఆనందం పరవళ్లు తొక్కింది. ఈ విజయానికి ప్రధాన శిల్పి అయిన తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వాన్ని స్థానిక నేతలు ప్రశంసలతో ముంచెత్తారు.విజయోత్సవాల సందర్భంగా జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం డి ఫయాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పటాకులు పేల్చి ఘనంగా మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. నేతలు మాట్లాడుతు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయం ప్రజల ఆశీస్సులు వివేక్ వెంకటస్వామి నిరంతర శ్రమ ఫలితంతోనే విజయం సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు..

**తాండూర్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** తాండూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాత , తొలి ప్రధాని పండిట్ చాచా జవహర్లాల్ నెహ్రూ జన్మదినం రోజుననే బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పిల్లల్లున్న ప్రతి ఇల్లు భూలోక స్వర్గమేనని , నేటి బాలలే రేపటి పౌరులని , రేపటి తరాల భవిష్యత్తును తమ భుజాలపై మోస్తున్న చిన్నారి బాల బాలికలందరికి మండలంలోని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మాజీ ప్రధాన మంత్రి కీర్తిశేషులు జవహర్లాల్ నెహ్రూ కు బాల బాలికలంటే ఎంతో ప్రేమ చూపేవాడని అందుకే ఈరోజున భారత ప్రభుత్వం అధికారపూర్వకంగా బాలల దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థిని , విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రయోజకులై విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు , కనీ పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు మరియు ఈ దేశానికి పేరు తేవాలని పేర్కొనారు. దేశం కోసం పోరాడిన ఎంతోమంది త్యాగధనుల విచిత్ర వేషధారణలో చిన్నారులందరూ సాంప్రదాయ సాంస్కృతిగా నృత్యాలతో జాతీయ మహనీయుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.






# మధుమేహం వచ్చిన వారిని గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతున్నది

- మంచిర్యాల ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అప్పల ప్రసాద్
- సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో " మెడికల్ క్యాంపు "

**మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జీవనశైలిని మార్చుకోను ఆహార పలవాటులను మార్చుకొనుటము ద్వారా ఈ మధుమేహంను నివారించవచ్చుని మంచిర్యాల ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అప్పల ప్రసాద్ అన్నారు . ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని గోదావరి రోడ్డు లోపల ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న సెన్సైన సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో శుక్రవారం నిర్వహించిన మెడికల్ క్యాంపు కు ముఖ్య అతిటిగా పాల్గొని పలు సూచనలు చేశారు. అసంక్రమణ వ్యాధులు నివారణ గుర్తింపు అందులో భాగంగా డయాబెటిస్ పైన రక్త పరీక్షలు చేయడం గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వయొవృద్దులకు బిపి రక్తపోటు లను గుర్తించడము పై అవగాహన తో వివరించారు . ముఖ్యంగా ఈ జిల్లాలో గ డయాబెటిస్ పెరుగుతున్నందున చిన్న పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకోవడం ఉంటే మందులను తీసుకొనడం అదేవిధంగా బిపి రక్తపోటును గుర్తించి మందులు వాడడం వలన ఎవరిఅనా ఆరోగ్యాన్ని కాపాడుకొనవచ్చని, వ్యాధిని నిర్లక్ష్యం చేయడం వల్ల మధుమేహం ద్వారా శరీరంలోని ముఖ్యమైన అవయవాలు దెబ్బతినడమే కాకుండా ఆరోగ్యం కోల్పోవడం జరుగుతుందన్నారు జిల్లాలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధులు నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలను చేయడము, అవగాహన కలిగించడము జరుగుతుందని , మందులను ఇవ్వడం ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వపరంగా అన్ని ఉపకేంద్రల్లో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో పరీక్షలను నిర్వహిస్తారని గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు సందర్శించినప్పుడు పరీక్షలు నిర్వహిస్తారని




పరీక్షలను చేసుకుని మందులు వాడడం వలన అందరం అనారోగ్యం బారిన పడకుండా ఉంటామని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అప్పల ప్రసాద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారెడ్డి, డా.శివ ప్రతాప్ ,డా.ఆదిత్య ,డబ్లు ఎచ్ ఓ .ప్రశాంత్ ,సి ఎచ్ ఓ దీక్షిత ,ఎచ్ ఎ లు శైలజ,అంజలి, సునంద, జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ అధ్యక్షులు. ఎన్ వెంకటేస్వర్ రావ్ ప్రదాన కార్యదర్శి. ఈ మహేందర్ రాజు , గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సబ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీందర్రావు ఆ రాజిరెడ్డి, దేవిదాస్ , పోచయ్య రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు ,రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య , లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.ఈ మెడికల్ క్యాంపు లో ఇంకా వయోవృద్దులకు , వారి కుంభ సభ్యులకు బి.పి ,షుగర్ , తదితర పరీక్షలను నిర్వహించి వారికి ఉచితంగా మందులను ఇచ్చారు .

# మంచిర్యాల జిల్లా కేంద్రం లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**టపాసులు కాల్చి స్వీట్స్ పంచిపెట్టిన పార్టీ నాయకులు**

**మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి )** జనతా పార్టీ కూటమి బీహార్లో అఖండ విజయం సాధించిందని , ఈ విజయానికి కారకులైన బీహార్ అఖండ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు అన్నారు . భారతీయ జనతా పార్టీ కూటమి బీహార్లో అఖండ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మంచిర్యాల కార్పొరేషన్ లో విజయోత్సవ సంబరాలను జరిపి టపాసులు కాల్చి స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి పై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ఎన్ని రకాల ఇబ్బందుల గురి చేసిన బీహార్ ప్రజలు మాత్రం బిజెపి పక్షాన నిలబడ్డారని, నేడు భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని యువత , రైతులు , సామాన్య ప్రధానికం ఏ ప్రధాని చూసిన ఈరోజు నరేంద్ర మోడీ కి అండగా నిలిస్తే ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరుస్తూ వారి ప్రధాన మంత్రిత్వాన్ని సమర్ధిస్తున్నాయన్నారు . కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ,



ప్రాంతీయ పార్టీలు బీహార్లో ప్రాంతీయ పార్టీలు 150 పార్టీలు కలిసి పోటీ చేసిన కూడానేడు ఎన్డీఏ ప్రభుత్వం అనేది మ్యాజిక్ ఫిగర్ దాటి అధికారాన్ని చేపత్తిందని , అద్భుతమైన విజయమని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్ , పబ్బతినేని కమలాకర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు , వంగపెల్లి వెంకటేశ్వర్ రావు జిల్లా ప్రదాన కార్యదర్శి ,తోట మల్లికార్జున , అమ్మిరి శెట్టి రాజకుమార్ అధ్యక్షులు గరిమెళ్ళ జోన్, సత్రం రమేష్ శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు ,కుర్రే చక్రవర్తి నస్పూర్ జోన్ అధ్యక్షులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడుగంటలకే ఉపాధ్యాయుడు ఇంటికి వెళ్లాడని- అధికారులకు స్పందన కరువు

**ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలం లోని ఖమన గ్రామపంచాయతి పరిధిలో నీ పట్టగూడ ప్రభుత్వం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడు పాఠశాల సమయం ముగియకముందే మధ్యాహ్నం మూడుగంటలకే ఇంటికి వెళ్లిపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పలువురు తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, సంబంధిత అధికారుల ఫోన్ ద్వారా సంప్రదించగా వారు పొంతన లేని సమాధానం ఇచ్చారు ఏ విధమైన స్పందన రాలేదని తెలిసింది. గత రెండు రోజులుగా ఉపాధ్యాయుడు ముందుగానే పాఠశాల నుంచి వెళ్లిపోతున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. పిల్లల చదువుపై దుష్ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నప్పటికీ, చరవాణి ద్వారా ఉన్నత అధికారులకు యం ఈ ఓ స్పదన కరువు ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.



# నవీన్ యాదవ్ గెలుపుతో మందమర్రిలో ఆనంద వాతావరణం.

**మందమర్రి, నవంబర్ 14(ప్రజాజ్యోతి):** మందమర్రి,జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో మందమర్రి పట్టణ కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోతుకు సుదర్శన్ ప్రజలు అభివృద్ధి పథకాలకు మద్దతుగా కాంగ్రెస్‌కు ఓటు వేశారని చెప్పారు. పార్టీ విజయం కోసం మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి నిరంతరం శ్రమించారని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ఎండి జమీల్, ఎస్సీ సెల్ రమేష్, సేవాదళ్ ఉదయ్, ఆంజనేయులు గౌడ్, బండి శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయకేతనం



వాంకిడి మండల కేంద్రంలోని జూబ్లీహిల్స్ జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24, 729 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో టపాసులు కలిచి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ యాదవ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మాజీ ఉప సర్పంచ్, సెల్వట్కార్ పేంటు, సీనియర్ నాయకుడు మండోకర్ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు చునర్కర్ శివాజీ, రోషన్, మెంగజీ, తిరుపతి, దివాకర్, సామల రమేష్, ధర్మ, సోమా, అశోక్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో పారిశుధ్యంపై ఎంపీఓ పరిశీలన

**నెలాఖరులోపు ఇంటిపన్ను 100% వసూలు చేయాలి**

జైపూర్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి): జైపూర్ మండల పరిధిలోని ఇందారం, రామారావుపేట గ్రామపంచాయతీలలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు శుక్రవారం పర్యటించారు.వివిధ అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.పర్యటనలో భాగంగా గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్య పనులు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, స్మశానవాటిక వంటి విభాగాలను ఎంపీ ఓ పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్‌లో వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించి, తయారైన ఎరువును విక్రయించి ఆ మొత్తాన్ని గ్రామ పంచాయతీ సాధారణ నిధికి ట్రెజరీ ద్వారా జమ చేయాలని సూచించారు.అదే విధంగా ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడంతో పాటు రెగ్యులర్‌గా క్లోరినేషన్ చేయాలని, పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి, రశీదులను ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తూ ఈ నెలాఖరు లోపు 100% వసూళ్ళు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన బాపురావు గారు, లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పంచాయతీ రికార్డులు కూడా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏ. సుమన్, రజితతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం లో బుక్స్ పెన్నుల పంపిణీ

మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి ) : ఆధునిక భారత దేశ నిర్మాత , తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గ జన్మదినం రోజుననే బాలల దినోత్సవం జరుపుకుంటున్న శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రంలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ, బీసీ సంఘాల నాయకుడు , రాముని చెరువు వాకర్స్ సభ్యుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం , తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో బాల బాలికలకు బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లల్లున్న ప్రతి ఇల్లు భూలోక స్వర్గమేనని , నేటి బాలలే రేపటి పౌరులని , రేపటి తరాల భవిష్యత్తును తమ భుజాలపై మోస్తున్న చిన్నారి బాల బాలికలందరికి ఈ సందర్భంగా బాలల దినోత్సవ శుభాకాంక్షలన్నారు. అదే విధంగా మాజీ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ కు బాల బాలికలంటే ఎంతో ప్రేమ చూపేవాడని అందుకే ఈరోజున భారత ప్రభుత్వం అధికారపూర్వకంగా బాలల దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థిని , విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రయోజకులై విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు , కనీ పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు అలాగే ఈ దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు .



## జీవనశైలిని మార్చుకుని ఆహార పలవాటులను మార్చుకుంటే మధుమేహంను నివారించవచ్చు



మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి ) : ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జీవనశైలిని మార్చుకోను ఆహార పలవాటులను మార్చుకొనుటము ద్వారా ఈ మధుమేహంను నివారించవచ్చు అని మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు . ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా అధికారులకు,ఉద్యోగస్తులకు డయాబెటిస్ పైన రక్త పరీక్షలు, బిపి, పరీక్షలను చేశారు . ఈ కార్యక్రమమాన్ని అదనపు కలెక్టర్ చంద్రయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కార్యాలయంలోని జిల్లా అధికారులకు వారి సిబ్బందికి అసంక్రమణ వ్యాధులు నివారణ గుర్తింపు అందులో భాగంగా డయాబెటిస్ పైన రక్త పరీక్షలు చేయడం గుర్తించి చికిత్సలు అందించడం జరిగినట్లు తెలిపారు . అదేవిధంగా బిపి రక్తపోటును కూడా గుర్తించడము అవగాహన కలిగించడం జరిగినదని, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రశాంతి డిపిఓ ఆర్ఎస్ పద్మ డి పి హెచ్ ఎన్ సుమన్ ప్రవళిక వైద్య సిబ్బంది బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ పి రాజేశ్వర్ పరిపాలన అధికారి జిల్లా కలెక్టర్ కార్యాలయం వ సిబ్బంది అందరూ డయాబెటిస్, బిపి, పరీక్షలను చేయించు కున్నారు . మన జిల్లాలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధులు నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం అలాగే అవగాహన కలిగించడం , మందులు ఇవ్వడం జరుగుచున్నదని, ఇప్పటివరకు 24 వేల 500 మందికి మధుమేహంను గుర్తించి వారికి చికిత్సలు అందించడం జరుగుతున్న దన్నారు . కావున జిల్లాలోని ప్రజలందరూ డయాబెటిస్ విషయం లో నిర్లక్ష్యంగ ఉండవద్దని , ప్రభుత్వపరంగా అన్ని ఉపకేంద్రములు, ఆయుష్మాన్, ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక, ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తారని, గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు సందర్శించినప్పుడు పరీక్షలు నిర్వహిస్తారని పరీక్షలను చేసుకుని మందులు వాడడం వలన మనము అనారోగ్యం నుంచి దూరమవుతమన్నారు .జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య కోరారు .

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం అందరి విజయం



మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి ) : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయాన్ని పురస్కరించుకుని, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ స్వగృహం, రసూల్ పల్లిలో ఐఎన్టీయూసీ నాయకులు, శ్రేణులు శుక్రవారం భారీ ఎత్తున బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అవిశ్రాంత కృషికి నిదర్శనం అని జెట్టి శంకర్ రావు అన్నారు. పక్షం రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి మార్గనిర్దే శకత్వంలో, సింగరేణి వ్యాప్తంగా ఉన్న(శ్రీరాంపూర్ ,బెల్లంపల్లి, గోదావరిఖని , తదితర ప్రాంతాల ఐఎన్టీయూసీ నాయకులు, శ్రేణులు జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఇంటింటికీ విస్తృత ప్రచారం చేపట్టారని తెలిపారు .ప్రజలకు, ఉద్యోగస్తులకు, కార్మికులకు, మహిళలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారన్నారు . తమ ప్రచార యత్నం ఫలించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీతో వచ్చిన విజయం అందరి కష్టం, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం మరియు అభివృద్ధి పై ప్రజల విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రచారంలో పాల్గొని, అహర్నిశలు శ్రమించి విజయం సాధించడానికి కృషి చేసిన ప్రతి ఐఎన్టీయూసీ నాయకుడు, కార్యకర్త, మద్దతుదారుడికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కాంపెల్లి సమ్మయ్య, గరిగ స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, కారుకూరి మనోజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

లక్షెటిపేట, నవంబర్ 14(ప్రజాజ్యోతి) : మున్సిపాలిటీలోని ఉత్కూర్ కు చెందిన చరణ్ మోతిలాల్ ( 36) అనే సంవత్సరాల వ్యక్తి గురువారం సాయంత్రం 6 గంటలకు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ ఒక ప్రకటనలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాజస్థాన్‌కు చెందిన వాడు గత 15 సంవత్సరాల క్రితం లక్షెట్టిపేటకు వచ్చి ఇక్కడ వినాయకులను తయారు చేసి తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. మృతునికి తన భార్యకి అప్పుడప్పుడు కుటుంబంలో గొడవలు జరిగేవి. అదే క్రమంలో వినాయక చవితి పండుగ అయిన తర్వాత మృతుడు అతని భార్యతో గొడవ పడగా భార్య తన ముగ్గురు పిల్లల్ని మృతుడి దగ్గర వదిలేసి రాజస్థాన్ లోని వాళ్ల తల్లిగారింటికి వెళ్లిపోయింది. అప్పటినుండి మృతుడు దిగులు పడుతూ ఉండేవాడు భార్యకి ఫోన్ చేసి రావాలని చెప్పిన తను రాకపోవడంతో గతంలో రెండుసార్లు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశాడు. తాను ఎంత చెప్పినా రాకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని తమ్ముడు చరణ్ బికారాం ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేకాట స్థావరం పై దాడి: ఐదుగురు అరెస్ట్, ముగ్గురు పరార్



ఆసిఫాబాద్ నవంబర్ 14ప్రజా జ్యోతి: కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని బోంధగూడలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ బృందం పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి ?4,800 నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రకారం, జూదం నియంత్రణపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. ఈ ఘటనా ప్రాంతంలో ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారయ్యినట్లు సమాచారం అందింది. పోలీసులు వారికి సంబంధించిన గాలింపు చర్యలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు స్థానికులు అనుమానాస్పద కార్యకలాపాలపై మెలుకువగా ఉండాలని, జూదంతో సంబంధం ఉన్న వారిని వెంటనే సమాచారం అందించవలసిందిగా ఆహ్వానించారు. జిల్లా పోలీస్ శాఖ చర్యల్లో కొనసాగిస్తూ ప్రజల భద్రత మరియు నేరప్రవృత్తులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు

# మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడుల





మంచిర్యాల ,14,నవంబర్ (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం తర్వాత టెన్షన్ వాతావరణం నెలకుంది. దాంతో ఏం జరుగుతుందో అర్థం కాక అక్కడకి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన ప్రజలు, ఇతరులు,అక్కడి ప్రాంగణంలో, చుట్టు పక్కల ఉన్న దస్తా వేజులు తయారు చేసే దస్తా కార్యాలయాల దస్తా విలేఖరులు అయోమయాన్ని గురయ్యారు. అప్పుడు సమయం దాదాపు 4.15 నిమిషాలకు కావస్తున్నాయి. విషయం ఏంటంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసీబీ అధికారులు మంచిర్యాల జిల్లా కేంద్రం రెడ్డి కాలనీలో గల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శుక్రవారం మధ్యాహ్నం తర్వాత గుట్టు చప్పుడు కాకుండా ఆకస్మిక తనిఖీకి వచ్చారు అనేకంటే రైడింగ్ చేశారని చెప్పాలి. వచ్చి రాగానే కార్యాలయం లోపలికి వెళ్లే కార్యాలి శెట్టర్ ను దబా దబా మూసివేయించారు . లోపల ఉన్న వారిని ఎవరిని బయటికి రానీయలేదు, బయట ఉన్నవారిని లోపలికి అనుమతించలేదు . . దాని ముందర గల దస్తావేజులు తయారు చేసే దస్తా విలేకరులందరులు తమ పనులను ఆపేసి గబా గబా తమ కార్యాలయాల శెట్టర్ లను స మూసివేశారు. అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇతర సంతకాల కోసం లోపల వేచి ఉన్న ప్రజలు లోపలే ఉండిపోయారు. ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకుని చేసుకోవడానికి బయట ఉన్నవారు బయటనే నిలిచిపోయారు. మెల్లమెల్లగా ఏసీబీ అధికారులు లోపల ఉన్నారని అందరికి తెలిసిపోయింది. మంచిర్యాల లో పాకింది . దాంతో ఒకసారిగా అక్కడ వాతావరణం వేడెక్కింది. లోపల ఏం జరుగుతుందో తెలియక ప్రతి ఒక్కరు ఒకరి నుంచి ఒకరు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసిబి డిఎస్పి మధు ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు, సిబ్బంది ఆకస్మిక తనిఖీకి వచ్చి రిజిస్ట్రార్ ఆఫీస్ లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ల వివరాలను పరిశీలించి ఆ డాక్యుమెంట్ల వివరాలను అక్కడి అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి మదు విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని ఆకస్మిక తనిఖీలను నిర్వస్తున్నామని , ఇతర ప్రభుత్వ శాఖలపై కూడా ఇదే తరహా విచారణ చర్యలు తీవ్రంగా కొనసాగుతాయని, అయితే ప్రజల సహకారం తప్పకుండా అవసర మని , ఈ అవినీతి నిర్మూలనలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు . దళారుల, లంచాల విషయాల్లో తమకు ఫిర్యాదు చేయాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. అసలు అందుతున్న సమాచారం ప్రకారం ఈ మధ్యలో తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విషయంపై పై కొన్ని ప్రాంతాల్లో ని రిజిస్ట్రార్ ఆఫీస్ లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ లు చేస్తున్న సందర్భంగా అవినీతి , అవకతవకలు జరుగుతున్నాయని సమాచారంతో ఏసీబీ అధికారులకు వీటిపై తనిఖీలు చేసి రిపోర్టు సబ్మిట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మంచిర్యాల రిజిస్ట్రార్ ఆఫీస్ లో దాదాపు నాలుగైదు గంటల పాటు తనిఖీలను నిర్వహించారని తెలిసింది . అక్కడ ఉన్న సిబ్బందిని కూడా అడిగి వివరాలను తెలుసుకున్నారు. దాంతోపాటు కార్యాలయం ఎదురుగా ఉన్న దస్తా విలేకరుల కార్యాలయ సిబ్బందిని కూడా కూర్చోబెట్టి వివరాలను రాబట్టినట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు తీసుకున్న మొత్తం ఏమిటి తర్వాత బయట ప్రాంతాల్లో తీసుకుంటున్న మొదలు అమౌంట్ ఏమిటి అనే విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది. కాగా ఏసీబీలో తనిఖీకి వచ్చిన సందర్భంగా కొంతసేపు రిజిస్ట్రేషన్లు చేయడం ఆపేశారు. దాంతో రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న దరఖాస్తుదారులు కంగారుపడ్డారు. అయితే రిజిస్ట్రేషన్ చేసుకొనటానికి వచ్చిన వారికి ఏసీబీ అధికారులు ఎలాంటి ఆటంకం కలిగించకుండా వారికి రిజిస్ట్రేషన్ అయ్యేలా వెసులుబాటు కల్పించి వారందరూ వెళ్లిన తర్వాత మరిన్ని వివరాలను రాబడుతున్నారని తెలిసింది. ఈ సందర్భంగా డిఎస్పి మధు మాట్లాడుతూ. సర్వ సాధారణంగా జరిగే తనిఖీల్లో భాగంగా మంచిర్యాల రిజర్వేదమంచిర్యాల రిజిస్ట్రార్ ఆఫీస్ లో తనిఖీలకు వచ్చామని అంతేగాని ఇతర అంశాలు లేవని తెలిపారు. తనిఖీలను చేస్తున్నామని పూర్తి వివరాలు అందగానే తెలియజేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్టీయు ఆందోళన

ఆసిఫాబాద్, నవంబర్ 14:ప్రజా జ్యోతి: కుమ్రంభీం జిల్లాలోని బీసీ పోస్టుమెట్రిక్, ప్రీమెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, డైలీ వైజ్ కార్మికుల ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో కార్మికులు ఈరోజు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు వినతి పత్రాన్ని బీసీడీడీ రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడారు. ఎనిమిది నెలలుగా జీతాలు అందకపోవడంతో కార్మికులు రూం రెంట్లు, స్కూల్ ఫీజులు, ఆసుపత్రి ఖర్చులు, కరెంట్ బిల్లులు వంటి ప్రాథమిక ఖర్చులు కూడా భరించలేని పరిస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిస్వార్థంగా పనిచేస్తున్న వర్గర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేసి, ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీమెట్రిక్ వర్కర్లకు ఈఎస్ఐ పిఎఫ్ పి సౌకర్యాలు కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయు బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, అన్వర్, సతీష్, లక్ష్మి, శారద, పార్వతి, సరోజ, జ్యోతి, పోషక్క, పల్లవి, కృష్ణవేణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయం ప్రజల విజయం.

లక్షెట్టిపేట, నవంబర్ 14(ప్రజాజ్యోతి ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసి పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయం కాంగ్రెస్ పార్టీపైన ప్రజల విశ్వాసంను మళ్లీ పెంచిందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించే నాయకుడు నవీన్ యాదవ్ అని కొనియాడారు. పార్టీని బలపరచడంలో ప్రతి కార్యకర్త శ్రద్ధగా పనిచేయాలని, ప్రజలకు దగ్గరగా ఉండే రాజకీయాలు కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఈ విజయాన్ని పార్టీ శ్రేణుల ఐక్యతకు గుర్తుగా తెలిపారు. సమైక్యంగా ముందుకు సాగి ప్రజల అభ్యున్నతికి మరింతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీయే మెంబర్ అంకతి శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగలి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, నాయకులు కంది మోహన్ రవీందర్ రావు, పెట్ట%శీ% మల్లికార్జున్, ముత్తె సుధాకర్, గుండ శ్రీనివాస్, బైరమ్ వెంకటేష్, రాజు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.





## రామకృష్ణాపూర్ ఎంపీపీఎస్‌లో బాలల దినోత్సవ వేడుకల సందడి

**రామకృష్ణాపూర్, నవంబర్ 14( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటూ పాఠశాల ప్రాంగణాన్ని పండగ వాతావరణంగా మార్చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలల దినోత్సవం సరదా రోజు మాత్రమే కాక, పిల్లల హక్కులు, వారి అభివృద్ధి, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇచ్చే రోజు అంటూ పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందేలా పాఠశాల వాతావరణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు పిల్లలకు స్వీట్లు పంచి వేడుకలను ముగించారు.

## అభివృద్ధికి ఆమడ దూరం లో ఆదివాసీ గ్రామాలు స్వంత ఖర్చుతో రోడ్ల మరమ్మతులు

**వాంకిడి,నవంబర్ 14(ప్రజాజ్యోతి ):** స్వాతంత్రం వచ్చి నేటికి డెబ్బయి ఏడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఆదివాసి గ్రామాలలో సరైన రోడ్లు లేక ప్రజల ఇబ్బందులు వాంకిడి మండలం నవేదరి గ్రామపంచాయతీ రాంపూర్ గ్రామనికి వెళ్లే రోడ్డు వర్షాల కారణంగా గుంతల మయం అయిపోయింది అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్టు రోడ్డు గురించి పట్టించుకున్న వారు లేరు అధికారుల తీరుకు అలసిపోయిన గ్రామ ప్రజలు రోడ్డు మరమ్మత్తులు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో గ్రామస్తులు అందరూ కలిసి తమ సొంత డబ్బుతో మట్టి రోడ్డు మరమ్మత్తులు చేసుకున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు శాశ్వత రోడ్డు మంజూరు చేయాలని తమ గ్రామానికి రోడ్డు కష్టాలు లేకుండా చేయాలని నవోదరి గ్రామ పటేల్ మడవి వాసు రాంపూర్ గ్రామ పటేల్ జూమ్ లేక శ్యామ్ రావు మరియు పూసం భీంరావ్ పూసం శ్రీకాంత్ రాంపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారం బిజెపి దే



**రెబ్బెన నవంబర్ 14 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో బీహార్ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ. కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా పటాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కేసరి ఆంజనేయులు గౌడ్. బిజెపి జిల్లా కార్యదర్శి చేవూరి నవీన్ గౌడ్. కుందార బాలకృష్ణ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో జంగల్ రాజ్ ఆర్జెడి మహా గాట్ బంధన్ యొక్క మోసపూరిత హామీలను గుర్తించి కర్రు కాల్చి బాధపెట్టిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ రాహుల్ గాంధీ నాయకత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు చెంపపెట్టు లాంటి అని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్య గ్యారెంటీలు మోసపూరిత 4 20 హామీలు ఇచ్చి అధికారులు లోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కారుపై హామీల అమలుకై బిజెపి పోరాటం చేస్తుందని రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్. కార్యదర్శి ముంజల వెంకటేశ్వర గౌడ్. కార్యదర్శి మండల మధుకర్. కిషోర్ తదితరులు పాల్గొన్నారు



## పెంచికల్ పేట్ మార్కెట్ లో వీధి లైట్లు ఏర్పాటు చేయండి.,..వ్యాపారస్తులు. ప్రజలు...

**చింతలమానేపల్లి:నవంబర్ 14,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలకేంద్రంలోని మార్కెట్లో వీధిలైట్లు లేక నిత్యావసర వస్తువుల కోసం వచ్చే ప్రజలకు విష పురుగులవల్ల ప్రమాదం ఉందని, వస్తువులు కొనుటకు భయందోళన గా ఉందని, ప్రజలు,వ్యాపారస్తులు.లైట్లు లేక నానా అవస్టసలు ఇబ్బందులు పడుతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ధికారులకు, స్థానిక నాయకులకు,చెప్పిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనాసంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

